జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
గురువారం 12, మార్చి, 2026 | 11 పేజీలు



## 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




**అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలి : మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి 11: ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం పెద్దపల్లి జిల్లా రంగాపూర్‌లోని రాధాకృష్ణ ఏసీ కన్వెన్షన్ హాల్‌లో "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"పై స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్‌తో కలిసి మంత్రి పాల్గొన్నారు. 2లో

### ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక ప్రోగ్రాంలో
# ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం కావాలి



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- వివిధ ప్రభుత్వ పథకాల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి
- ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశము పై స్థానిక సంస్థ ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి 11 : ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక ప్రోగ్రాంలో నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం రంగపూర్ లోని రాధాకృష్ణ ఏసీ కన్వెన్షన్ హాల్ లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశము పై స్థానిక సంస్థ ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు జూన్ 12 వరకు జరిగే 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటూ క్షేత్రస్థాయి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించే దిశగా కృషి చేయాలని , ప్రజాప్రతినిధులు అధికారుల తో కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు.మార్చి 15 లోపు వివిధ శాఖలలో చాలా కాలంగా పెండింగ్ ఉన్న ఫైల్స్ పరిష్కారం కోసం చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో దాదాపు 6 లక్షల 80 వేల జనాభాకు రేషన్ బియ్యం ప్రభుత్వం సరఫరా చేస్తుందని, అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ అయ్యాయని తెలిపారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ కొనసాగిస్తున్నామని, మీ -సేవా ద్వారా దరఖాస్తు చేసుకుంటే విచారించి రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. 2లో



### జిల్లాలో 166 సీనియర్ సిటిజన్
# కేసుల పరిష్కారం

**ఫిర్యాదులు ముందుగా ఆర్‌డీఓ వద్ద నమోదు చేయాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి 11: జిల్లాలో సీనియర్ సిటిజన్ల నుంచి వచ్చిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో వయోవృద్ధుల నుంచి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత రెవెన్యూ ట్రిబ్యునల్‌ల ద్వారా పరిశీలించి పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దపల్లి ఆర్‌డీఓ కార్యాలయంలో 130 కేసులు నమోదు కాగా వాటిలో 121 కేసులు పరిష్కరించగా 9 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. మంథని ఆర్‌డీఓ కార్యాలయంలో 28 కేసులు నమోదు కాగా వాటిలో 26 కేసులు పరిష్కరించగా 2 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. అలాగే అప్పీలేట్ కేసులు 19 నమోదు కాగా అన్ని కేసులు పూర్తిగా పరిష్కరించబడినట్లు వెల్లడించారు. ఈ విధంగా జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 166 కేసులకు పరిష్కారం చూపినట్లు తెలిపారు. 2వ పేజీలో...

## రేణుక ఎల్లమ్మ తల్లి సిద్ధంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

వేములవాడ, మార్చ్,11:ప్రజాజ్యోతి : వేములవాడ, పట్టణ,పరిధిలోని నాంపల్లిలో గౌడసంఘం, ఆధ్వర్యంలో జరుగుతున్న ఎల్లమ్మ, తల్లిసిద్ధోగంలో, వేములవాడ, ఎమ్మెల్యే, రాష్ట్రప్రభుత్వవిప్, ఆది.శ్రీనివాస్, పాల్గొన్నారు. సందర్భంగా, అమ్మవారిని, దర్శించి, ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, వేములవాడ మునిసిపల్, చైర్మన్, పులకం.రాజు.వైస్, చైర్మన్, నరాల.శేఖర్, మార్కెట్కమిటీ చైర్మన్ రొండి.రాజు, వైస్ చైర్మన్, కనికరపు. రాకేష్, కాంగ్రెస్, సీనియర్, నాయకులు, చంద్రగిరి.శ్రీనివాస్, గౌడ్, వట్టేముల, సర్పంచ్, రంగు.వెంకటేష్, కాంగ్రెస్, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. 2లో



## మెట్పల్లిలో ఒకే రాత్రి 9 ఇళ్లల్లో చోరీ





2లో

శంకరపట్నం,మార్చి11(ప్రజా జ్యోతి) : కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో మెట్పల్లి గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు ఏకంగా తొమ్మిది ఇండ్లలో చొరబడి దోపిడీకి పాల్పడ్డారు రంగంలోకి పోలీసులు ఏసీపీ మాధవి మేడం క్షేత్ర సాయి పరిశీలన వరుస దొంగతనాల సమాచారం అందుకున్న హుజురాబాద్ ఏసిపి మాధవి రూరల్ సిఐ పులి వెంకట్ కేశపట్నం ఎస్సై శేఖర్ రెడ్డి వెంటనే గ్రామానికి చేరుకున్నారు దొంగతనం జరిగిన ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు బాధితుల నుంచి వివరాలు సేకరించి దర్యాప్తు వేగవంతం చేశారు క్యూ టీం సాయంతో వేలిముద్రలు సేకరించినట్లు పోలీసులు తెలిపారు మండలంలో వరుస దొంగతనాలు జరుగుతుండడంతో ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు ఉన్నతాధికారులు స్పందించి రాత్రిపూట పెట్రోలింగ్ పెంచి దొంగలను తొందరగా పట్టుకోవాలని మండల గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

## మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక, రాజకీయ శక్తిగా ఎదగాలి: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

- మహిళ సంక్షేమానికి పెద్ద పీట
- తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరుడు చేయడమే ప్రభుత్వ లక్ష్యం.

2లో

గంగాధర మార్చి 11: (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం కొండన్న పల్లి, హిమ్మత్ నగర్, చిన్నాచంపల్లి, ఉప్పరమల్యాల, గోపాలరావుపల్లి, ఇస్లాంపూర్, వెంకటాయపల్లి, కొండాయపల్లి, చర్లపల్లి(ఆర్), ర్యాలపల్లి, లింగంపల్లి గ్రామాల్లో

# 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి





మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు కొనసాగుతుందని తెలిపారు. సర్పంచ్ నుంచి మంత్రి వరకు ప్రతి ఒక్కరూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. మార్చి 6 నుంచి 15 వరకు పెండింగ్ ఫైల్స్ పరిష్కారం, పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. రాబోయే వేసవిలో జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలను గుర్తించి సంబంధిత శాఖల ద్వారా పరిష్కరించేందుకు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. గత పాలకుల వైఫల్యాల కారణంగా ప్రజలు అనేక ఆశలతో తమకు అవకాశం ఇచ్చారని, గత రెండు సంవత్సరాల్లో రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం సరఫరా వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రాబోయే బడ్జెట్‌లో పంచాయతీలు, మున్సిపాలిటీలతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ రంగాలకు ప్రత్యేక నిధులు కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి చెప్పారు. 2027లో జరిగే గోదావరి పుష్కరాల నేపథ్యంలో ఏర్పాట్లు, దేవాలయాల అభివృద్ధికి కూడా నిధులు కేటాయిస్తామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు, 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికపై ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించేందుకే ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపిక విధానం వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా పాలన ప్రారంభమైన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని తెలిపారు. రైతు రుణమాఫీ, రైతు భీమా, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్ వంటి పథకాలతో రైతులకు మద్దతు లభిస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సన్న బియ్యం సరఫరా వంటి పథకాల వల్ల పేదలకు ఆర్థిక ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు, సర్పంచులు, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక ప్రోగ్రాంలో ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం కావాలి



మొదటి పేజీ తరువాయి

ప్రతి శాఖ సంబంధించి పని తీరు ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమంలో తెలుస్తుందని, ప్రజా ప్రతినిధులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ఇండ్ల పై సోలార్ ప్యానల్స్ ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ప్రజా ప్రతినిధులు దీనిపై అవగాహన పెంచుకొని గ్రామ, పట్టణ స్థాయిలో దీనిని అమలు చేసేందుకు ప్రజలు ముందుకు వచ్చేలా ప్రచారం చేయాలని ఆయన కోరారు. ఎరువులు అధికంగా వాడటం వల్ల భూసారం తగ్గుతుందని, మోతాదుకు మించి ఎరువులు వాడకుండా తగ్గించేందుకు, ఎరువుల సరఫరా క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం యూరియా సరఫరా కోసం యాప్ ప్రవేశ పెట్టిందని అన్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగు అవసరాలను మనం గుర్తించి దాని దిశగా కృషి చేయాలన్నారు. ప్రతి ఎకరం ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ప్రభుత్వం 4 సంవత్సరాల వ్యవధిలో దాదాపు ఎకరానికి 52 వేల రూపాయల సబ్సిడీ అందిస్తుందని, అంతర్ పంటలతో కూడా రైతులకు ఆదాయం వస్తుందని, తిరుమల ఆయిల్ పామ్ కంపెనీ జిల్లాలో నూతన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మిస్తుందన్నారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచేందుకు ప్రజా ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ కోరారు.రాబోయే రబీ సీజన్ లో 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా తో ఏర్పాట్లు చేస్తున్నామని, తేమ శాతం, నాణ్యతతో కూడిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తే ఆ రోజే కొనుగోలు చేసి 48 గంటల్లో చెల్లింపులు చేయనున్నట్లు తెలిపారు. ప్యాక్స్ ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్, గోదాములు నిర్మిస్తున్నామని తెలిపారు. సుల్తానాబాద్ లో ఖేలో ఇండియా సెంటర్ నడుస్తుందని, జాతీయ అంతర్జాతీయ క్రీడ పోటీలలో ఎంపికై పాల్గొనేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రీడాకారులు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకుని వస్తే ప్రభుత్వం తరపున సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాలలో ఎక్కడైనా అసైన్డ్ భూములలో విద్యుత్ మోటారు,కనెక్షన్ లేని ఎస్సి ఎస్టీ రైతులు ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే వివిధ పథకాల క్రింద మంజూరు చేయగలుగుతామన్నారు. ప్రభుత్వ పరిధిలోని ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, ప్రజలు ఈ సేవలు మెరుగ్గా వినియోగించుకునేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. 14 నుంచి 15 సంవత్సరాల బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సినేషన్ వేయడం వల్ల గర్భాశయం ద్వారా వచ్చే క్యాన్సర్ నివారించవచ్చని, బాలిక తల్లిదండ్రులకు అవగాహన కల్పించి టీకా వేయించుకునేలా చూడాలని కలెక్టర్ కోరారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు స్పెషలిస్ట్ డాక్టర్లను షెడ్యూల్ ప్రకారం పంపి ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. అడ్వాన్స్ ట్రేడ్ సెంటర్ లలో ఆధునిక కోర్సులు ప్రవేశ పెట్టి విద్యార్థులకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా వెంటనే ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని , టాటా సంస్థ వారి సహకారంతో ఈ సెంటర్లో నిర్వహిస్తున్నామని, మంథనిలో మరో ఏటీసీ సెంటర్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. కెరియర్ ఆప్షన్ క్రింద మన యువత ఏ.టీ.సీ సెంటర్లను సందర్శించేలా చూడాలన్నారు.అనంతరం టీజి ఐపాస్, టీ-ప్రైడ్, టీ- ఐడియా, పీఎం ఉపాధి కల్పన పథకం, డీఈఈటీ వంటి వివిధ ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాల గురించి కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 166 సీనియర్ సిటిజన్ కేసుల పరిష్కారం

మొదటి పేజీ తరువాయి

సీనియర్ సిటిజన్ల సంరక్షణ చట్టం ప్రకారం వృద్ధుల ఫిర్యాదులను ట్రిబ్యునల్‌లో క్షుణ్ణంగా విచారించి, తల్లిదండ్రుల పోషణ బాధ్యత పూర్తిగా వారి పిల్లలదేనని స్పష్టం చేస్తూ అవసరమైన ఆదేశాలు జారీ చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలను పాటించని పక్షంలో చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కొట్టె రాజయ్య (96) ఇచ్చిన ఫిర్యాదుపై కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. తన పేరుపై ఉన్న భూమిని అమ్ముకునే హక్కు కుటుంబ సభ్యులకు ఉన్నప్పటికీ, ఆ భూమి ద్వారా వచ్చే డబ్బును రాజయ్య పేరుపై బ్యాంకులో జమ చేసి భద్రపరచాలని ఆదేశించినట్లు చెప్పారు. అలాగే తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత పూర్తిగా కుమారులదేనని స్పష్టం చేశారు. వయోవృద్ధులు తమ పిల్లలు సరైన విధంగా చూసుకోవడం లేదనే ఫిర్యాదులను ముందుగా సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ) వద్ద నమోదు చేయాలని, అక్కడ సమస్య పరిష్కారం కాని పక్షంలో జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించాలని సూచించారు. నేరుగా కలెక్టర్ వద్ద ఫిర్యాదు చేయకుండా ఈ విషయాన్ని వయోవృద్ధులు గమనించాలని కోరారు.

# మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక, రాజకీయ శక్తిగా ఎదగాలి: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



మొదటి పేజీ తరువాయి

ఒక కోటి పది లక్షల రూపాయలతో నిర్మిస్తున్న మహిళా సంఘ భవనాల నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఇస్లాంపూర్ లో ఎల్లమ్మ దేవాలయం ప్రహరీ గోడ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రభుత్వ పథకాలన్నీ మహిళలే కేంద్రంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలన్నీ మహిళల పేరుతోనే అమలవుతున్నట్టు తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ప్రగతి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దామ్ రాము, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్,రెండ్ల శ్రీనివాస్,బిర్ల ఆనందం,గుడి రజిని ప్రవీణ్,బారజు ప్రభాకర్ రెడ్డి,బాసవేణి శ్రీనివాస్, అరె తెజ శ్రీ రాజశేఖర్, దాసరి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ రవీంద్రభారతిలో అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ సభ్యులకు హెలెన్ కిల్లర్ స్త్రీ శక్తి అవార్డులు

**ముస్తాబాద్, మార్చి 11 ( ప్రజా జ్యోతి ):** హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ సభ్యులను సత్కరించారు. ఈ సందర్భంగా కుర్ర సావిత్రి, మద్దినేని స్వరూప, బొప్ప విజయలక్ష్మి, బొప్ప పద్మలత, పిల్లల మర్రి విజయ, సడిమెల శోభారాణి గారులకు హెలెన్ కిల్లర్ స్త్రీ శక్తి అవార్డు ప్రదానం చేయడం జరిగింది. సమాజ సేవలో, మహిళల సాధికారత కోసం వారు చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందించారు.



# భవన నిర్మాణ కార్మికుల హక్కుల కోసం మార్చి 13న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

**ముస్తాబాద్, మార్చి 11 ( ప్రజా జ్యోతి):** తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో, సిడబ్ల్యూఎఫ్ఐ మరియు సిఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మార్చి 13, 2026న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల వద్ద భవన నిర్మాణ కార్మికుల ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు సిడబ్ల్యూఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు గీస బిక్షపతి తెలిపారు.

వెల్ఫేర్ బోర్డులో ఉన్న కార్మికుల నిధులను సిఎస్సి హెల్త్ సెంటర్లు నిర్మించడం, గ్రామాలలో తిరుగుతూ రక్త పరీక్షలు అనే పేరుతో మోసపూరిత కార్యక్రమాలు నిర్వహించడం తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే వెల్ఫేర్ బోర్డు నిధులు పూర్తిగా కార్మికుల సంక్షేమానికి మాత్రమే వినియోగించాలని అన్నారు.

మరణించిన భవన నిర్మాణ కార్మికుడి కుటుంబానికి తక్షణమే ఐదు లక్షల రూపాయల పరిహారం అందించాలి, కార్మికుల పేరుతో కోట్ల రూపాయలు దండుకుంటున్న విధానాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా భవన నిర్మాణ కార్మికులకు ఇళ్ల నిర్మాణం చేయాలి, 60 సంవత్సరాలు దాటిన కార్మికులకు పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక చట్టాల వల్ల పాత 29 కార్మిక చట్టాలు రద్దై శ్రమజీవులకు సంక్షేమ పథకాలు అందకుండా చేస్తున్నాయని, ఈ చట్టాలను రద్దు చేయాలని అన్నారు. సంక్షేమ పథకాలు సంవత్సరాలుగా కార్మికులకు అందకపోవడం దురదృష్టకరమని, ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం కూడా కార్మికులకు నష్టం కలిగిస్తోందని విమర్శించారు.

అందువల్ల భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మిక సోదరులు,



సోదరీమణులు అందరూ మార్చి 13న ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయం వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వెల్ఫేర్ బోర్డులో ఉన్న నిధులు కార్మికులకే అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పరాక్రమయోధుడు,ధర్మవీర్,ఛత్రపతి.శంభాజీ,మహారాజ్

**వేములవాడ,మార్చ్,11.ప్రజాజ్యోతి.**
ధర్మవీర్ చత్రపతి శంభాజీ మహారాజ్ 337 వ వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో శంబాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "ఛత్రపతి శంభాజీ మహారాజ్ మరాఠా సామ్రాజ్య రెండవ ఛత్రపతి అని, చత్రపతి శివాజీ మహారాజ్ జ్యేష్ట పుత్రుడు అని, శంభాజీ మహారాజ్ 1657 మే 14న పురంధర్ కోటలో శివాజీ, సాయిబాయిలకు జన్మించారని, తల్లి చిన్నప్పుడే మరణించడంతో జిజియాబాయి సంరక్షణలో పెరిగారని, శంభాజీ చిన్నప్పటి నుంచే యోధుడని, 16 ఏళ్ల వయసులో రామనగర్ యుద్ధంలో విజయం సాధించారని,



1681లో బూర్హాన్ పూర్ పై దండయాత్ర చేసి ఔరంగజేబును భయభ్రాంతులకు గురి చేశారని, శివాజీ మరణాంతరం (1680) మరాఠా సింహాసనాన్ని అధిష్టించి,మొగులులు, పోర్చుగీసులు, సిద్ధీలు మరియు మైసూరు దళాల నుండి మరాఠా సామ్రాజ్యాన్ని రక్షించారని, 1689లో శత్రువుల కుట్ర వల్ల మొగులులకు చిక్కారని, 40 రోజులపాటు భయంకరమైన చిత్రహింసలకు గురైనప్పటికీ తన మతాన్ని/ దేశాన్ని వదులుకోవడానికి నిరాకరించి 'ధర్మవీర్' అని పిలవబడ్డారని, యోధుడిగానే కాకుండా శంభాజీ పండితుడని, సంస్కృతంలో బుధభూషణం వంటి గ్రంథాలను రచించారని, 1689 మార్చి 11న పూణే సమీపంలోని తులాపూర్ లో భీమా నది తీరాన మొగులలచే చంపబడ్డాడని, శంభాజీ మహారాజ్ త్యాగం మరాఠా చరిత్రలో అద్వితీయమైనదని, స్ఫూర్తిదాయకమైనదని" పేర్కొన్నారు .

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య భవనానికి భూమిపూజ

**తంగళ్ళపల్లి మార్చి 11(ప్రజా జ్యోతి)**
తంగళ్లపల్లి మండలం అంకుషాపూర్ గ్రామంలో ఈజీఎస్ నిధులతో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవనానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అంచ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

మహిళా సమాఖ్య సభ్యుల సమావేశాలు మరియు వివిధ కార్యక్రమాలకు ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని సర్పంచ్ తెలిపారు. గ్రామంలో మహిళల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు సావనపల్లి బాలయ్య,రోడ్ల సుకన్య,రేగుల రాజు,క్యారం పరుశురాములు,ముద ముత్తయ్య,బొనుగాని జమున,రేగుల రేఖ,కంకణాల లక్ష్మణ్,అంజయ్య,గర్రెపల్లి సర్వయ్య,సెక్రటరీ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# చలివేంద్రం ను ప్రారంభించిన ఎస్ఐ నరేష్ రెడ్డి



**చొప్పదండి ,మార్చి 11 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలోని ప్రధాన రహదారి పై "చేయూత" వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను ఎస్సై నందిరెడ్డి నరేష్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కొంతమంది మిత్రులు కలిసి గత 6 సంవత్సరాలుగా ఇలాంటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నదని, నిత్యం పరిసర గ్రామాల నుంచి పట్టణానికి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని, వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. అనంతరం ఓదెల రాజయ్య జ్ఞాపకార్థం 300 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో చేయుత వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జిట్టా కుమార్, మహేసుని మల్లేశం, మహమ్మద్ చాంద్ పాషా, చిట్యాల శ్రీకాంత్, ఓదెల రవికాంత్, ఎలిగేటి చంద్రశేఖర్, పిట్టల మహేష్,కోటగిరి ప్రశాంత్,రాజు, సునిల్ , శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభానికి సిద్ధమైన అంగన్వాడి

**శంకరపట్నం, మార్చి 11 (ప్రజా జ్యోతి):**


కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం గుడాటిపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్ భవనం పూర్తి చేశారు ఆ భవనాన్ని తొందరగా ఓపెనింగ్ చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు చిన్నపిల్లలు చెట్ల కింద కూర్చోవడం వల్ల ఎండ కు ఇబ్బంది పడుతున్నారు మరియు కోతులతో ఇబ్బంది పడుతున్నారు అంగన్వాడి సెంటర్ ను తొందరగా ఓపెన్ చెయ్యాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు

# మెట్పల్లిలో ఒకే రాత్రి 9 ఇళ్లల్లో చోరీ

**శంకరపట్నం,మార్చి11(ప్రజా జ్యోతి)**


కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో మెట్పల్లి గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు ఏకంగా తొమ్మిది ఇండ్లలో చొరబడి దోపిడీకి పాల్పడ్డారు రంగంలోకి పోలీసులు ఏసీపీ మాధవి మేడం క్షేత్ర సాయి పరిశీలన వరుస దొంగతనాల సమాచారం అందుకున్న హుజురాబాద్ ఏసిపి మాధవి రూరల్ సిఐ పులి వెంకట్ కేశపట్నం ఎస్సై శేఖర్ రెడ్డి వెంటనే గ్రామానికి చేరుకున్నారు దొంగతనం జరిగిన ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు బాధితుల నుంచి వివరాలు సేకరించి దర్యాప్తు వేగవంతం చేశారు క్యూ టీం సాయంతో వేలిముద్రలు సేకరించినట్లు పోలీసులు తెలిపారు మండలంలో వరుస దొంగతనాలు జరుగుతుండడంతో ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు ఉన్నతాధికారులు స్పందించి రాత్రిపూట పెట్రోలింగ్ పెంచి దొంగలను తొందరగా పట్టుకోవాలని మండల గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

# కౌన్సిలర్,బోనాల.సాగరిక,శివ,పర్యవేక్షణలో పత్యేకపరిశుభ్రత కార్యక్రమం



**వేములవాడ,మార్చి,11:ప్రజాజ్యోతి.**
వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో పాత ఎస్బీఐ బ్యాంకు సమీపంలోని డ్రైనేజీలో గత కొన్ని సంవత్సరాలుగా పేరుకుపోయిన చెత్త, మురుగు మరియు ఇతర వ్యర్థ పదార్థాలను మున్సిపల్ సిబ్బంది బుధవారం శుభ్రపరిచారు. స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు వార్డు కౌన్సిలర్ బోనాల సాగరిక శివ ప్రత్యేకంగా చర్యలు చేపట్టారు.

డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్త కారణంగా మురుగు నీరు సరిగా పారకపోవడంతో పరిసర ప్రాంతాల్లో దుర్వాసన వ్యాపించడంతో పాటు ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. దీనిపై స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకుని కౌన్సిలర్ బోనాల సాగరిక శివ మున్సిపల్ అధికారులతో మాట్లాడి ప్రత్యేక శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్త, మట్టి మరియు ఇతర వ్యర్థాలను తొలగించి కాలువను పూర్తిగా శుభ్రం చేశారు. ఈ చర్యతో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేసేలా మారిందని స్థానికులు తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించడంపై స్థానిక ప్రజలు కౌన్సిలర్కు కృతజ్ఞతలు తెలిపారు.

## నామాపూర్ గ్రామ ప్రజల రవాణా సమస్యకు పరిష్కారం దిశగా అడుగు



**ముస్తాబాద్, మార్చి 11 ( ప్రజా జ్యోతి ):** దుబ్బాక నుండి వేములవాడకు వెళ్లే ఆర్టీసీ బస్సును నామాపూర్ గ్రామం లోపలినుండి నడపవలసిందిగా ఈరోజు దుబ్బాక డిపో మేనేజర్ ని కోరడం జరిగింది.

ఈ విషయంపై డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ బస్సు నామాపూర్ గ్రామం లోపలినుండి నడిస్తే గ్రామ ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు మరియు వృద్ధులకు ప్రయాణ సౌకర్యం మరింత సులభంగా అందుబాటులోకి రానుంది.

## తాడూరు రైతు వేదికలో అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ ఆధ్వర్యంలో భూసార పరీక్షలు



**తంగళ్ళపల్లి మార్చి 11(ప్రజా జ్యోతి)**
తంగళ్ళపల్లి మండలంలోని తాడూరు రైతు వేదికలో అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ ఆధ్వర్యంలో భూసార ఫలితాల ఆధారంగా రసాయన ఎరువుల వినియోగం,ఆయిల్ ఫామ్,ప్రకృతి వ్యవసాయం, కూరగాయల సాగు మీద అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడిఏ ప్రదీప్, మండల వ్యవసాయ అధికారి సంజీవ్,ప్రజాప్రతినిధులు,క్లస్టర్ రైతులు పాల్గొన్నారు.

## రాగంపేట జెడ్ పి హెచ్ ఎస్ లో వీడ్కోలు సంబరాలు

**చొప్పదండి, మార్చి 11 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం రాగంపేట జెడ్ పి హెచ్ ఎస్ లో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సంబరాలు నిర్వహించారు. ఉపాధ్యాయుడు కర్ర వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాగంపేట సర్పంచ్ మామిడి రాజేశం హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయులు బి.దినకర్, గ్రామపంచాయతీ సభ్యుడు రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పోతుగల్ గ్రామంలో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**ముస్తాబాద్, మార్చి 11 ( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్దగారి యాదమ్మ, ఉప సర్పంచ్ కోలా కృష్ణ, డాక్టర్ అఫీజ్ వర్డ్ సభ్యులు పాల్గొన్నారు. అలాగే ప్రసాద్ ఆరోగ్య పర్యవేక్షకులు మెడికల్ ఆఫీసర్, స్టాఫ్ నర్సులు, ఆశా వర్కర్లు, హాస్పిటల్ సిబ్బంది మరియు వివిధ గ్రామాల ప్రజలు హాజరయ్యారు.

అధికారులు గ్రామ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలు, సంక్షేమ పథకాల గురించి వివరించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి ప్రజల



భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు.

## ఆకట్టుకున్న .పదో తరగతి విద్యార్థుల. వీడ్కోలు వేడుక.

**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 11 (ప్రజా జ్యోతి)**
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని .జిల్లా పరిషత్ సెకండరీపాఠశాల .పదో తరగతి .విద్యార్థుల.వీడ్కోలు సమావేశం .బుధవారం రోజున. విద్యార్థుల .నృత్యాలు పాటలతో. మారుమోగింది. కుబుసం సినిమాలోని. దోస్తానా. దిన్ అందామా. దోస్తీ కట్టుకుందా మా. అనే పాటతో విద్యార్థులు .చేసిన డ్యాన్స్ చూపరు లను .ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో .మండల విద్యాధికారి. సిరిమల మహేష్. ఇన్చార్జి .హెచ్.ఎం .వెంకటేష్. ఉపాధ్యాయులు ఏం శ్రీనివాస్. రాజమౌళి. చింత యేసు. పద్మావతి .స్వరూప రాణి. పురుషోత్తం. విద్యార్థిని. విద్యార్థు లు.ఉపాధ్యాయ బృందం .తదితరులు పాల్గొన్నారు.



## అల్గాం గ్రామంలో గుడుంబా స్థావరాలపై సంయుక్త దాడులు

### 1500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం -- 70 లీటర్ల నాటుసారా స్వాధీనం

**ఎన్టీపీసీ, (ప్రజాజ్యోతి), మార్చి 11:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్ కోటపల్లి మండలం అల్గాం గ్రామంలో గుడుంబా స్థావరాలపై పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు సంయుక్తంగా మెరుపు దాడులు నిర్వహించారు. బుధవారం చేపట్టిన ఈ దాడుల్లో భారీగా గుడుంబా తయారీకి ఉపయోగించే పదార్థాలను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు.

గ్రామంలోని గుడుంబా ప్రభావిత ప్రాంతాల్లో ఇంటింటికీ తనిఖీలు నిర్వహించిన అధికారులు గుడుంబా తయారీ కేంద్రాలను గుర్తించి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా దాదాపు 1500 లీటర్ల బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకుని అక్కడికక్కడే పారబోశారు. అలాగే నలుగురు మహిళల వద్ద నుంచి 70 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేసినట్లు చెన్నూరు రూరల్ సీఐ కృష్ణ తెలిపారు.



ఈ సందర్భంగా సీఐ కృష్ణ మాట్లాడుతూ గుడుంబా అనే మహమ్మారి కారణంగా అనేక మంది యువకులు వ్యసనపరులై ప్రాణాలు కోల్పోతున్నారని, దీనివల్ల అనేక కుటుంబాలు నాశనమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఎవరైనా గుడుంబా తయారీ, విక్రయం లేదా ముడి సరుకుల సరఫరా చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటుసారా తయారీలో ఉపయోగించే పాత్రలు, డ్రమ్ముల విక్రయాలపై కూడా ప్రత్యేక నిఘా ఉంచుతామని స్పష్టం చేశారు. గ్రామాలను గుడుంబా రహితంగా తీర్చిదిద్దేందుకు గ్రామ సర్పంచ్‌లు ముందడుగు వేయాలని, గ్రామస్థుల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి గుడుంబా నిషేధ తీర్మానాలు చేయాలని సీఐ సూచించారు. ప్రజలు పోలీసులకు సహకరించి గుడుంబా నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ దాడుల్లో జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సీఐ సమ్మయ్య, కోటపల్లి ఎస్సై రాజశేఖర్, ఎక్సైజ్ ఎస్సై వెంకటరమణతో పాటు పోలీస్, ఎక్సైజ్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## బీర్ పూర్‌లో ఇంధనం కోసం బారులు తీరిన జనాలు!

**బీర్ పూర్, మార్చి 11హ(ప్రజా జ్యోతి):**
బీర్ పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్ బంక్ వద్ద బుధవారం వాహనదారులు భారీగా క్యూ కట్టారు. ఇంధనం కోసం మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలుహబారులు తీరడంతో బంక్ పరిసరాలు రద్దీగా మారాయి.

రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్ బంకులు మూసివేస్తారనే వదంతులు ఒకవైపు, అంతర్జాతీయ పరిస్థితుల (యుద్ధ భయాలు) నేపథ్యంలో ఇంధన ధరలు పెరగవచ్చనే ప్రచారం మరోవైపు ఈ రద్దీకి కారణమవుతున్నాయి.

ప్రజల్లో ఆందోళన నిత్యావసర రవాణాకు ఇబ్బంది కలుగుతుందనే ఆందోళనతో వాహనదారులు తమ వాహనాల ట్యాంకులను ఫుల్ చేయించుకోవడంతో పాటు క్యాన్లలో కూడా నిల్వ చేసుకుంటున్నారు.



అయితే, ఇంధన కొరత లేదని, ప్రజలు వదంతులను నమ్మవద్దని పెట్రోల్ బంక్ యజమాన్యాలు మరియు పౌరసరఫరాల అధికారులు సూచిస్తున్నారు. పెట్రోల్, డీజిల్ నిల్వలు తగినంతగా ఉన్నాయని, భయాందోళనలకు గురికావద్దని అనవసరంగా ఇంధనాన్ని నిల్వ చేసి రద్దీ పెంచవద్దని బంక్ యాజమాన్యం కోరుతోంది.

## రామగుండం మోడల్ స్కూల్ ఆవరణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

## 99 రోజులు నిర్వహించిన మున్సిపాలిటీ కార్పొరేషన్ సిబ్బంది

**రామగుండం ప్రజాజ్యోతి మార్చి 11**
రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజు ఠాగూర్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోఎమ్మెల్యే ఆదేశాలతో .మేయర్ మహంకాళి స్వామి . సూచనలతో 29వ వార్డు మోడల్ స్కూల్ లో ఈరోజు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజులు లో భాగంగా వర్డ్ ఆఫీసర్ మంగ. ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ విద్యార్థులతో మొక్కలను నాటడం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఈ తేజస్విని. స్కూల్ ప్రిన్సిపల్ సదానందం . హాజరైనారు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయానికి ధన్యవాదాలు తెలుపుతూ మొక్కల నాటడం వలన నీడను మంచి గాలిని మంచి పండ్లను మంచి ఆరోగ్యాన్ని ఇస్తాయని విద్యార్థులకు కాలనీవాసులకు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ . టీచర్స్ రాజకుమార్. స్వరూప. జగదీష్ .అఖిల్ .పిఈటి శ్రీనివాస్. ఆఫీసర్ శిలుముల ఐలయ్య. సానిటరీ సూపర్వైజర్ ఆడప సోమేశ్వరావు .అసిస్టెంట్ వర్డ్ ఆఫీసర్ చీదురు వసంతరావు. రాజేంద్రప్రసాద్ .రవీంద్రనాథ్. శ్వేత .విజయ్ కుమార్ .సి ఓ లు శ్వేత .శమంత .ప్రియదర్శిని ఊర్మిళ .ఆర్ పి లు రేవతి. వనజ. అనిల్ .మోడల్ స్కూల్ టీచర్స్ విద్యార్థులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## కట్టమైసమ్మ ఆలయానికి స్టీల్ రేలింగ్ పనుల ప్రారంభం



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి 11:**
పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద ఉన్న కట్టమైసమ్మ ఆలయానికి స్టీల్ రేలింగ్ నిర్మాణ పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య ప్రారంభించారు. ఈ పనులు భాకం ఓం ప్రకాష్--సుమలత దంపతుల సహకారంతో చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహకరించిన భాకం ఓం ప్రకాష్ దంపతులకు పట్టణ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కట్టమైసమ్మ అమ్మవారి దీవెనలు రేలింగ్ దాతలైన ఓం ప్రకాష్ దంపతులతో పాటు పెద్దపల్లి పట్టణ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దొడ్డుపల్లి జగదీష్, మొలుగురి కమల్, మంథని నర్సింగ్, నల్లాల పద్మ--సురేష్, నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, భూతగడ్డ సంపత్, గండు రంగయ్య, రామ్మూర్తి, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్

**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి 11:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని కునారం రోడ్డులో ఉన్న ప్రజా మరుగుదొడ్డి సమీపంలో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య మొక్కలు నాటారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు రోడ్లపై చెత్త వేయకుండా ఇంటి నుంచి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని కోరారు. పెద్దపల్లి పట్టణాన్ని స్వచ్ఛ పెద్దపల్లిగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపు నిచ్చారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, 5వ వార్డ్ కౌన్సిలర్ గుజ్జుల కుమార్, నల్లాల పద్మ--సురేష్, వార్డ్ అధికారులు, మున్సిపల్ సిబ్బందికి మున్సిపల్ చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు.



## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవంలో పాల్గొన్న డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్



**పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజాజ్యోతి), మార్చి 11:**
పెద్దపల్లి మండలం సబితం గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవం కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి దీవెనలతో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అలాగే రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూనె రమేష్, మాజీ సర్పంచ్ సుంక సదయ్య, గౌడ సంఘం అధ్యక్షుడు సుద్దాల సతీష్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, సుద్దాల కుమార్ గౌడ్, సతీష్ గౌడ్, పోడేటి రాజు గౌడ్, ముక్కెర శంకర్ గౌడ్, మేడగొని శివయ్య గౌడ్, శ్రావణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

## వావిలాల గ్రామంలో ఉచిత గాలికుంటు టీకాల పంపిణీ

**జమ్మికుంట, మార్చి 10( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మండలం వావిలాల గ్రామంలోని పశువైద్యశాల ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ కోసం ఉచిత టీకాల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కొండ అర్జున్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ఉండేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత టీకాలను తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించారు. పాడి రైతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు 120కి పైగా పశువులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ విజేందర్ రావు, ఉప సర్పంచ్ చేపూరి సతీష్, వార్డు సభ్యులు మామిడి రవి, భానుప్రకాష్ రెడ్డి, పాడి రైతులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**చొప్పదండి, మార్చి 11 (ప్రజాజ్యోతి):**
చొప్పదండి పట్టణ 12వ వార్డ్ కు చెందిన మచ్చ బుచ్చమ్మ అనారోగ్యంతో మరణించగా బీజేపీ మాజీ పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి రు. 3000 ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో బొడిగే వెంకన్న, అద్దకం మల్లేశం, బొడిగే కృష్ణవేణి, బూరుగు శ్రీనివాస్, కిరణ్, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుండెటి విజయ్ కి మిత్రుల ఆర్థికసాయం



**చొప్పదండి, మార్చి 11 (ప్రజా జ్యోతి):**
చొప్పదండి పట్టణం పట్టణంఇందిరానగర్ కు చెందిన గుండెటి విజయ్ రోడ్డు ప్రమాదం లో మృతి చెందగా తన చిన్ననాటి మిత్రులు, మిత్ర బృందం కుటుంబ సభ్యులను కలిసి రు.45,100 ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి విజయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మూసుకు తిరుపతిరెడ్డి,సంబోజి సునీల్, బట్టు రాజు, తుమ్మ శీను, నల్లి శేఖర్, అనిల్,బత్తుల నర్సింగం, అంజి, శ్రావణ్, మధు, మహేష్, సతీష్, బాలి వేణు, మహేష్ మిత్ర బృందం, తదితరులు పాల్గొన్నారు.

## గీతా విద్యాలయంలో మున్సిపల్ పాలకవర్గానికి సన్మానం

**చొప్పదండి ,మార్చి 11 (ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలోని గీత విద్యాలయంలో బుధవారం మున్సిపల్ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్, వైస్ చైర్పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, కౌన్సిలర్లు పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి, గుర్రం రాజేందర్ రెడ్డి తదితరులను సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులకు తగిన సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, విద్యాలయం చైర్మన్ గుర్రం ఆనందరెడ్డి, డైరెక్టర్ ఆర్.లింగారావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మెడికల్ బోర్డు నిర్వహించాలి



**: మలుమూరి శ్రీనివాస్ డిమాండ్**

**కార్మిక హక్కుల కోసం సమ్మెకు సిద్ధం కావాలని పిలుపు**

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజాజ్యోతి), మార్చి 11: సింగరేణి కంపెనీలో కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం మెడికల్ బోర్డు తక్షణమే నిర్వహించాలని బీజేపీ జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మలుమూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అవసరమైతే కార్మిక సంఘాలన్నీ కలిసి సమ్మె చేపట్టి సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తేవాలని ఆయన పిలుపునిచ్చారు.

బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహించకపోవడం వల్ల అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న కార్మికులు నెలల తరబడి ఎదురుచూస్తున్నప్పటికీ యాజమాన్యం స్పందించకపోవడం నియంత పోకడలకు నిదర్శనమన్నారు.

కార్మిక సంఘాలు చిన్న చిన్న సమస్యలపై పోరాటాలు చేయడం కాకుండా మెడికల్ బోర్డు వంటి ప్రధాన అంశంపై ఐక్యంగా పోరాటం చేయాలని సూచించారు. సింగరేణిలో కారుణ్య నియామకాలకు రెండు సంవత్సరాల కాలపరిమితి విధించడం సరైంది కాదని, ఉద్యోగంలో ఒక రోజు పనిచేసినా మెడికల్ అన్‌ఫిట్ అయిన కార్మికులకు కారుణ్య నియామకం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు కార్మికుల హక్కులను కాపాడతామని హామీ ఇచ్చిందని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలోని అతిపెద్ద పరిశ్రమ అయిన సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 42 వేల మంది కార్మికుల సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. కార్మికుల పట్ల కపట ప్రేమ చూపుతున్న కార్మిక సంఘాలు మెడికల్ బోర్డు అంశంపై ఎందుకు సమ్మెకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. ఈ సమస్యను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్తానని మలుమూరి శ్రీనివాస్ తెలిపారు.

## ఉపాధిహామీ కార్మికుల వేతనాలు వెంటనే పెంచాలి

**మాతంగి శంకర్**

**ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్**

**తిమ్మాపూర్ మార్చి 11( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఉపాధిహామీ కార్మికుల పని ప్రదేశాన్నిసందర్శించడం జరిగింది.ఎండలు మండిపోతున్న అధికారులు కార్మికులకు త్రాగడానికి కనీస త్రాగునీరు సౌకర్యం కల్పించడం లేదని అన్నారు ఉపాధి హామీ కార్మికులకు రోజువారి కూలిని ఎనిమిది వందల రూపాయలకు పెంచాలని అదేవిధంగా పని ప్రదేశాలలో త్రాగునీరు చలవెంట్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆలిండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి శంకర్ డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ సుంకరి సంపత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత పది సంవత్సరాలుగా పనిముట్లుగడ్డపార ,పారా తట్టా ,లాంటివి ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.ఎర్రటి ఎండ లో పనిచేసిన కార్మికులు వడదెబ్బకు గురైతే కనీసం ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు కూడా అందించేటువంటి పరిస్థితి లేదననారు. వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని జిల్లా వ్యాప్తంగా కార్మికులకు మౌలిక సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా గత ఎనిమిది వారాలుగా పనిచేసిన కార్మికులకి వేతనాలు ఎందుకు వేతనాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు? జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసిన మోడీ సర్కార్ కొత్తగా తీసుకొచ్చినటువంటి వి బి జి రాంజీ చట్టంలో కార్మికులకు ఉన్నటువంటి సంక్షేమ సౌకర్యాలు తొలగించి , కార్మికులను దోపిడీ చేస్తుంది. క్రమంగా ఈ చట్టాన్ని ఎత్తివేసే కుట్రను బిజెపి చేస్తుందని విమర్శించారు. గతంలో 90% నిధులు ఇచ్చే కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం నుంచి 60 శాతం మాత్రమే నిధులు ఇస్తామని ,మిగతా 40% నిధులను కోత విధించింది అన్నారు.



బిజెపి ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీమును రద్దుచేసి, వి బి జి రాంజీ స్పాన్సర్ స్కీముగా మార్చి పేద ప్రజలకు ఉపాధి కల్పించే బాధ్యతను విస్మరిస్తుంది. అందుకే ఈ బీజేపీ చేస్తున్నటువంటి మోసాన్ని ఎండగడుతూ గ్రామ గ్రామాన కష్టజీవులు అందరిని ఐక్యం చేసి రానున్న కాలంలో సమరశీల పోరాటం నిర్వహించాలని పిలుపునిచ్చారు. పోరాడి సాధించుకున్న హక్కులు రక్షణ కోసం ఉద్యమించాలి. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

**సర్పంచ్ జలగం అరవింద్ రావు.**




**కోనరావుపేట, మార్చి.11(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలం కొలనూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్దుల్ రషీద్, ప్రధానోపాధ్యాయురాలు రాధా రాణి, విద్యా కమిటీ చైర్మన్ అంజలి, ఉపాధ్యాయులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

### రెండు లక్షల ప్రమాద బీమా చెక్క అందజేత

**గంభీరావుపేట మార్చి 11 (ప్రజా జ్యోతి)**



గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం రోజునప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమయోజన పథకం కింద గంభీరావుపేట కేడీసీసీ బ్యాంకు లో సేవింగ్ ఖాతా దారుడు అయిన ఐలేని వెంకట్రావు గారు గుండెపోటుతో 27. డిసెంబర్.25 రోజున మరణించగా అతని నామినియగు ఐలేని రమ్యకి రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో బ్రాంచి ఏజిఎం నర్సిమ్మారెడ్డి , బ్రాంచి మేనేజర్ శ్రీనివాస్ రెడ్డిఫీల్డ్ అఫిసర్ దుర్గం ఆడిటర్లు శ్రావణి,ఇంబ్రహీమ్ బ్రాంచ్ సిబ్బంది తిరుపతి, గంగాధర్, రాజు, శ్రీనివాస్,లు పాల్గొన్నారు.

## ఢిల్లీలో సర్పంచుల జాతీయ స్థాయి శిక్షణ: హాజరైన చిర్లవంచ సర్పంచ్ కిరణ్మయి మధు

**వేములవాడ,మార్చ్,11:ప్రజాజ్యోతి.** రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధిగా ఢిల్లీ సర్పంచ్ సమ్మేళనానికి కిరణ్మయి ఎంపిక, స్వశక్తి,పంచాయతీ అభియాన్: దేశ రాజధానిలో గ్రామ సర్పంచులకు దిశానిర్దేశం

గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ఢిల్లీలో శిక్షణ పొందుతున్న వేములవాడ సర్పంచ్

దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్పంచుల శిక్షణా సమావేశానికి రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం చిర్లవంచ గ్రామానికి చెందిన కొలుగురి కిరణ్మయి మధు హాజరయ్యారు. గ్రామ పంచాయతీల బలోపేతం, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా సశక్త్ పంచాయతీ అభియాన్‌లో భాగంగా ఈ స మా వే శా ల ను నిర్వహిస్తున్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ఉన్నత స్థాయి సమావేశంలో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, డిజిటలైజేషన్ మరియు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి అనే అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. ఒకసారి సర్పంచ్ అయితే ఎప్పటికీ సర్పంచ్ లాగే బాధ్యతగా ఉండాలి అనే నినాదంతో ప్రజాప్రతినిధుల్లో స్ఫూర్తిని నింపుతున్నారు. ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొనడంపై సర్పంచ్ కిరణ్మయి మధు హర్షం వ్యక్తం చేస్తూ దేశవ్యాప్తంగా వివిధ



ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతినిధులతో కలిసి గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి చర్చించే అవకాశం కలిగిందని పేర్కొన్నారు. ఇక్కడ నేర్చుకున్న అంశాలను చిర్లవంచ గ్రామ అభివృద్ధికి పూర్తిస్థాయిలో ఉపయోగించుకుంటానని ఆమె వెల్లడించారు.

## ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద మహిళకు బియ్యం పంపిణీ

**ముస్తాబాద్, మార్చి 11 ( ప్రజా జ్యోతి):**

ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రోజున నిరుపేద మహిళకు బియ్యం అందజేశారు. ఏమి లేని బీద కుటుంబానికి సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ సహాయక కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ప్రేరణ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు మేడు సురేష్ పాల్గొని బియ్యం సంచిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల వెంకట్, మేడి శరత్ బాబు, గద్దల కిషన్, షాడో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.



## విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం



**కొనరావుపేట, మార్చి.11(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలం ధర్మారం జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మురళి నాయక్, మాట్లాడుతూ విద్యార్థులు ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకొని మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ,మరియు పొట్లపల్లి గోపాల్ రావు ఉన్నారు.

## వైన్ షాప్‌లో రూ.25 లక్షల గోల్‌మాల్.. ముగ్గురిపై కేసు

**వీణవంక, మార్చ్ 11( ప్రజాజ్యోతి )**
వీణవంక మాడలానికి చెందిన ఒక యజమాని నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని వైన్ షాప్‌లో లక్షలాది రూపాయలు కాజేసిన ఘటన వీణవంక మండలంలో వెలుగుచూసింది. ఈ ఘటనపై ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం...
వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన గండ్ర రాజేశ్వరరావు గ్రామంలో 'నాగేంద్ర వైన్స్' అనే మద్యం దుకాణం నిర్వహిస్తున్నారు. 2024లో అదే గ్రామానికి చెందిన అన్నదమ్ములు కొమిరె అజయ్, కొమిరె అనిల్‌లను తన షాపులో పని చేయడానికి తీసుకుని, లావాదేవీల బాధ్యతలను వారికి అప్పగించారు.అయితే గత రెండు సంవత్సరాలుగా షాప్ కలెక్షన్లలో తేడాలు కనిపించడంతో యజమాని అకౌంటెంట్‌తో లెక్కలు తనిఖీ చేయించారు. ఈ తనిఖీల్లో సుమారు రూ.25 లక్షల రూపాయలు తక్కువగా ఉన్నట్లు బయటపడింది. దీనిపై అజయ్, అనిల్‌లను నిలదీయగా వారు డబ్బు తీసుకున్న విషయాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.నిందితులు తెలిపిన ప్రకారం కాజేసిన రూ.25 లక్షల్లో రూ.20 లక్షలు వ్యక్తిగత అవసరాలు, జల్సాలకు ఖర్చు చేయగా, మిగిలిన రూ.5 లక్షలను తమ మామ పెద్దపల్లి జిల్లాకు చెందిన గడ్డం పర్శరాములకు ఇచ్చి ప్లాట్ కొనుగోలు చేసినట్లు ఒప్పుకున్నారని సమాచారం.
డబ్బులు తిరిగి ఇస్తామని గడువు కోరిన నిందితులు, గడువు ముగిసినా చెల్లించకపోవడంతో పాటు డబ్బు అడిగిన యజమాని రాజేశ్వరరావును చంపుతామని బెదిరించినట్లు బాధితుడు ఫిర్యాదులో



పేర్కొన్నారు.బాధితుడి ఫిర్యాదు మేరకు కొమిరె అజయ్, కొమిరె అనిల్, గడ్డం పర్శరాములుపై చీటింగ్, నమ్మకద్రోహం కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు వీణవంక ఎస్సై తిరుపతి తెలిపారు.

## శనిగరపు శివతేజకు ఘన నివాళులు

## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న సమతా ఫౌండేషన్ సభ్యులు



**ఎన్టీపీసీ,(ప్రజాజ్యోతి),మార్చి 11:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33వ డివిజన్ ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీకి చెందిన శనిగరపు శివతేజ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన దశదినకర్మ (పెద్దకర్మ) కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ డా. మార్షల్ దుర్గం నగేష్ సూచనల మేరకు సమతా ఫౌండేషన్ సభ్యులు హాజరై శివతేజ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులు చీమల ఆనంద్, రామటెంకి విశ్వనాథ్ ప్రతాప్, గన్న మహేష్ పటేల్‌తో పాటు మృతుని తండ్రి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్యామల చెరువుకు నీరు-రైతుల్లో ఆనందం

**కొడిమ్యాల, మార్చి 11,(ప్రజాజ్యోతి):**
వ ం ం డ ల ం లో ని సూరంపేట గ్రామంలోని శ్యామల చెరువుకు నీటిని విడుదల చేయడంతో గ్రామ రైతులకు ఊరట లభించింది.



గ్రామంలో సాగునీటి సమస్య తలెత్తడంతో సర్పంచ్ అక్కేనపల్లి గంగవ్వ చొరవ తీసుకుని స్థానిక రైతులతో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిసి చెరువుకు నీరు అందించాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు శ్యామల చెరువులోకి నీటిని విడుదల చేశారు. చెరువుకు నీరు రావడంతో గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన సర్పంచ్‌కు, స్పందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు,రాష్ట్ర ముఖ్యమంత్రికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## జగిత్యాల నియోజకవర్గంలో పుష్కర ఘాట్ల అభివృద్ధికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శ్రీకారం!

**బీర్ పూర్, మార్చి 11షొప్రజా జ్యోతి ) :**
జగిత్యాల నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో భక్తుల సౌకర్యార్థం పుష్కర ఘాట్లను అభివృద్ధి చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. బుధవారం ఆయన రాష్ట్ర మంత్రివర్యులుహొహొఅడ్లూరి లక్ష్మణ్ కుమార్ నీ కలిసి నియోజకవర్గంలోని ఘాట్ల నిర్మాణం మరియు మరమ్మతులపై చర్చించి వినతి పత్రం సమర్పించారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో కింది పనులను తక్షణమే మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు:పునర్నిర్మాణం ఊ మరమ్మతులు: బోర్నపల్లి, కమ్మునుర్ గ్రామాల్లో శిథిలావస్థకు చేరిన పాత పుష్కర ఘాట్లకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని విన్నవించారు.నూతన ఘాట్ల నిర్మాణం: భక్తుల అవసరాల మేరకు రంగసాగర్ , మంగేళ, చిత్ర వేణి గూడెం, రేకులపల్లి, మరియు చిన్న కోల్వాయి గ్రామాల్లో నూతనంగా పుష్కర ఘాట్లను నిర్మించేందుకు నిధులు కేటాయించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.

## తిమ్మాపూర్ లో ఘనంగా మండలం రిపోర్టర్ వివాహ వార్షికోత్సవం

**తిమ్మాపూర్ మార్చి 11 ( ప్రజాజ్యోతి )**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామపంచాయతీలోని నివాసం ఉంటన్న కొంపెల్లి శాంతికుమార్ రిపోర్టర్ తిమ్మాపూర్ మండలం హిమజ దంపతులు వారి వివాహం అయి పది సంవత్సరాలు పూర్తి చేసుకునీ పదకొండవ సంవత్సరం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా వార్షికోత్సవన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పేదలకు అల్పాహారాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గ్రాడ్యుయేషన్ డే నిర్వహణలో తల్లిదండ్రుల్లో అసంతృప్తి

**రామగిరి, మార్చి 11 (ప్రజాజ్యోతి) :**
మంథని నియోజకవర్గంలోని రామగిరి మండల పరిధిలోని సెంటినరీ కాలనీలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం తల్లిదండ్రుల్లో అసంతృప్తికి దారితీసింది. వాణి స్కూల్ యాజమాన్యం విద్యార్థులను వారి వయసుకు, సమయానికి అనుగుణంగా కాకుండా సాయంత్రం నుంచి రాత్రి వరకు పాఠశాలలోనే ఉంచడమే కాకుండా, పిల్లలు మరియు తల్లిదండ్రులకు తగిన కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి ఆధీనంలో ఉన్న భవన సముదాయాన్ని లీజుకు తీసుకుని ప్రైవేట్ విద్యాసంస్థను నిర్వహిస్తున్న ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ తన నేతృత్వంలో పెద్దపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్‌పర్సన్ మమతను ఆహ్వానించగా, ఆమె హాజరు సమయంపై స్పష్టత లేకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చిందని వారు పేర్కొన్నారు. ఇదే సమయంలో సెంటినరీ కాలనీలో ప్రతి బుధవారం జరిగే వారాంతపు మార్కెట్ కారణంగా ప్రాంతం రద్దీగా ఉన్నప్పటికీ, కార్యక్రమానికి వచ్చిన తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులకు ఎలాంటి పార్కింగ్, త్రాగునీటి సౌకర్యాలు గానీ ఏర్పాటుతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించకపోవడంతో ఇబ్బందులు మరింత పెరిగాయని తెలిపారు. ముఖ్యంగా మొదటి నుండి మూడో తరగతి వరకు చదువుతున్న చిన్నారులను కూడా రాత్రి వరకు కార్యక్రమంలో ఉంచడం తగదని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు విద్యార్థులు మరియు తల్లిదండ్రుల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని వ్యవహరించడం అవసరమని పలువురు తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**కరీంనగర్ క్రైం,మార్చి 11,ప్రజాజ్యోతి:**
రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు,కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తీగలగుట్టపల్లి గ్రామానికి చెందిన మిట్టపల్లి వెంకటస్వామి ఈ నెల 11వ ఉదయం ద్విచక్ర వాహనం పై కరీంనగర్ వైపు వస్తుండగా వెనుక నుంచి హోండా షైన్ మోటార్ సైకిల్ అతివేగంగా,నిర్లక్ష్యంగా



నడిపి ఓ వ్యక్తి ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో వెంకటస్వామికి తలకు,శరీరానికి తీవ్ర గాయాలు కావడంతో అతన్ని కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ వెంకటస్వామి మృతి చెందినట్లు ఆయన కుమారుడు మిట్టపల్లి ప్రశాంత్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.దీంతో కరీంనగర్ రూరల్ పోలీసులు చొప్పదండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన సింగసాని రాజకుమార్‌పై కేసు నమోదు చేశారు.మృతదేహానికి ప్రభుత్వ ఆసుపత్రిలో శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,



**ఎండపల్లి, మార్చి11,ప్రజా జ్యోతి**
బాధిత కుటుంబాలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు,మండలంలోని పాత గూడూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సుంకిశాల హనుమంతరావు సతీమణి వసంత ,అలాగే చర్లపల్లి గ్రామానికి చెందిన మాదాసు తిరుపతి కుమారుడు అక్షయ్ కుమార్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను బుధవారం రోజున మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించడం జరిగింది, వీరి వెంట ఎండపల్లి మండల అధ్యక్షులు సింహాచలం జగన్,ఏలేటి కృష్ణారెడ్డి గాజుల మల్లేశం మెతుకు స్వామి మహమ్మద్ రియాజ్ పడిదం నారాయణ పడిదం వెంకటేష్ ఉప్పు రాజయ్య షేరే శ్రావణ్ ఆరెల్లి బాబు రాజ్ బట్టు రామస్వామి,రాజకుమార్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## బాల్యమిత్రుడికి ఆర్థిక సాయం చేసి అండగా నిలిచిన మిత్ర బృందం



**ఎండపల్లి, మార్చి 11, ప్రజా జ్యోతి**
అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే శాస్త్ర చికిత్స పొంది ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకువచ్చి మైత్రి అన్న మాటకు సరైన నిర్వచనాన్ని అందించారు సాటి బాల్య మిత్రులు. ఎండపల్లి మండలం సూరారం గ్రామానికి చెందిన కొక్కుల రాజేశం ఆటో నడుపుకుంటూ జీవనం సాగించేవాడు ఈ క్రమంలో తమ మిత్రుడు ఇటీవల అనారోగ్యంతో గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ శాస్త్ర చికిత్స కోసం, ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న,విషయం తెలుసుకున్న 2005 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు. రూ.25000 సేకరించిన నగదును తమ బాల్య మిత్రునికి,అందజేశారు.కాగా స్నేహమనే మాట పుస్తకాల్లోనే ఉంటూ,కనుమరుగవుతున్న ఈ రోజుల్లో బాల్యమిత్రునికి అండగా నిలిచి ఆర్థిక సాయం చేసిన మిత్రులకు అభినందనలు వెలువెత్తుతున్నాయి

## అంజన్న ఆశీర్వాద యాత్రకు 500 మంది కార్యకర్తలు పాల్గొనాలి



**మేడిపల్లి: మార్చి 11 (ప్రజా జ్యోతి )**
ఉమ్మడి మేడిపల్లి మండల అధ్యక్షులు చిట్యాల సురేష్, భీమారం మండల అధ్యక్షులు నాగం శివ కుమార్ ఆధ్వర్యంలో మేడిపల్లి బీజేపీ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మార్చి 14, 2026 శనివారం ఉదయం 6 గంటలకు కరీంనగర్‌లోని శ్రీ మహాశక్తి దేవాలయం నుంచి కొండగట్టు అంజన్న దేవస్థానం వరకు నిర్వహించే అంజన్న ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయాలని నిర్ణయించారు.ఉమ్మడి మేడిపల్లి మండలం నుంచి సుమారు 500 మంది కార్యకర్తలు మరియు భక్తులు ఈ యాత్రలో పాల్గొనాలని నాయకులు పిలుపునిచ్చారు.అంజన్న ఆశీర్వాదంతో కార్యక్రమం విజయవంతం కావాలని, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై యాత్రను ఘనంగా నిర్వహించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎర్రం మహేష్, పార్లమెంట్ కో-కన్వీనర్ దశరథ్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్ఎన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మధు, లింగం గౌడ్, చందా రమేష్, బత్తుల రమేష్, వి. గణేష్, అల్లే రాజేష్, రఘు, అదే రమేష్, గుండ్లపల్లి రవి, పులి రమేష్, ఆర్. రమేష్, శ్రీనివాస్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీవోఏ ఎన్నికల ఫలితాల పంపడంలో జాప్యం

**మెట్ పల్లి, మార్చి 11 (ప్రజా జ్యోతి):**
డివిజన్ పరిధిలోని మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలో వీవోఏ పదవి కోసం నిర్వహించిన మహిళా సంఘ సభ్యుల ఎన్నికల ఫలితాల పంపడంలో అధికారుల నిర్లక్ష్యం ఉందని ఆరోపిస్తూ ఇనుగుర్తి సరిత నిరాహార దీక్షకు దిగనున్నట్లు ప్రకటించారు.
ఈ నెల 19న గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో మహిళా సంఘ సభ్యులతో వీవోఏ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఇనుగుర్తి సరితకు 34 మహిళా సంఘాల మద్దతు లభించడంతో ఆమెకు అనుకూలంగా ఓటింగ్ జరిగి విజయం సాధించారు.
అయితే ఎన్నికల ఫలితాలను ఐకెపి ఏపీఎం, సీసీ, ఎంపీడీవో ద్వారా జిల్లా అధికారులకు పంపడంలో ఆలస్యం జరుగుతుందని సరిత ఆరోపించారు. ఎన్నికలు ముగిసి ఇప్పటికే 20 రోజులు గడిచినా ఇప్పటికీ ఫలితాలను జిల్లా స్థాయికి పంపలేదని ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు.
అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొంటూ సమస్యను పరిష్కరించాలని కోరుతూ బుధవారం నుండి నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఇనుగుర్తి సరిత పత్రిక ప్రకటనలో తెలిపారు.
అధికారులు తక్షణమే స్పందించి ఎన్నికల ఫలితాలను జిల్లాకు పంపి న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.



# లలిత కళా సమితి 50 వసంతాల వేడుకలకు ఆహ్వానం



**మెట్‌పల్లి, మార్చి 11(ప్రజా జ్యోతి):**
పట్టణంలోని హెడ్ పోస్టాఫీస్ సమీపంలోని చావిడి చౌరస్తాలో ఈ నెల 14-03-2026 శనివారం లలిత కళా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న 50 వసంతాల ముగింపు వేడుకలను విజయవంతం చేయాలని సమితి నాయకులు కోరారు. ఈ సందర్భంగా కార్యక్రమ పోస్టర్, కరపత్రాన్ని లలిత కళా సమితి అధ్యక్షులు గోదూరు మురళి, వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టెల గంగాధర్ విడుదల చేశారు.
ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా రంగస్థల కళాకారుల సమాఖ్య కన్వీనర్, మాజీ ఎంపీపీ కోటగిరి వెంకటస్వామి మాట్లాడుతూ పల్లె జీవన విధానాన్ని ప్రతిబింబించే శాస్త్రీయ, సాంస్కృతిక, జానపద కళారూపాలను ఒకే వేదికపై ప్రదర్శించడం విశేషమని తెలిపారు. కార్యక్రమంలో మహిళా డప్పు దరువులు, కోలాటాలు, ఒగ్గుడోలు, గుస్సాడి నృత్యాలు, గౌడశెట్టి, చిందు యక్షగానం, చిరుతల, వీధి నాటకాలు, హరికథ, బుర్రకథ వంటి పలు కళారూపాలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. కళాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కళాకారులను ప్రోత్సహించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి కోటగిరి చైతన్య, స్రవంతి నృత్య కళానికేతన్ అధ్యక్షులు అందె మారుతి బాపూజీ, నంబి రాజేందర్ శర్మ, సభ్యులు బండి రవి, మర్రి భాస్కర్, తుమ్మనపల్లి రాజు, శేఖర్, నవీన్, గంగాధర్, కవులు, కళాకారులు, కళాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జపదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, స్టేషనరీ పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు



**మేడిపల్లి: మార్చి 11(ప్రజా జ్యోతి)**
ఈనెల 14న ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ప్రోత్సాహం కల్పించేందుకు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు స్టేషనరీ సామాను పంపిణీచేశారు. మేడిపల్లి మండలంలోని పోరుమల్ల,కట్లకుంట,వల్లంపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో చదువుతున్న పదివ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి,ఎంఈఓ ఆకుల లక్ష్మినర్సయ్యతో కలిసి ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు అందజేశారు.
ఈ సందర్భంగా చేపూరి నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు భయాన్ని దూరం చేసుకొని ధైర్యంగా పరీక్షలు రాయాలని సూచించారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకొని తమ లక్ష్యాలను సాధించాలని, తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదివి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌లు గుయ్య అంజన్న, సట్ట భూమేష్, ఉపసర్పంచ్‌లు గడం జలంధర్ రెడ్డి, తుర్తి రమ్య గోపి, మాజీ సర్పంచ్‌లు గడం నారాయణరెడ్డి, వెల్మ నవీన్ రెడ్డి, నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కుంట నారాయణ రెడ్డి, కొండ్ర గంగాధర్, తిరుపతి రెడ్డి, మురళి, ధోనిపాల శంకర్, సాయిని గంగారెడ్డి, లక్ష్మీనర్సయ్య, తిరుపతి, కపిల్, అశోక్, హన్మాండ్లు, మల్లేష్, మదుకర్, చందు, రాజు, ప్రణయ్, ప్రధానోపాధ్యాయులు హనుమానసాగర్, కరుణ, ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమాజంలో చదువుని మించిన ఆస్తి లేదు



**ఎండపల్లి,మార్చి 11, ప్రజా జ్యోతి**
తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని గుల్లకోట గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ. 10 లక్షలతో నూతనంగా నిర్మించిన కిచెన్ షెడ్స్ ను సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రికి పాఠశాల విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.
ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో చదువును మించిన ఆస్తి లేదని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న అనేక మంది గొప్ప వ్యక్తులు అయ్యారని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం విద్యకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి అన్నారు.
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని మంత్రి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం లోపు పాఠశాలల్లో పనులు పూర్తి చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.గుల్లకోట గ్రామంలో రోడ్లు ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్లపల్లి మల్లేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు బిసగోని సత్యం గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి, భూసారపు భూమయ్య మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు